క్లుప్తంగా

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసిన వెంకయ్య



సింగరాయకొండ: వైఎస్సార్ సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని పీడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య బుధవారం పులివెందులలో మర్యాద పూర్వకంగా కలిశారు.

క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలి



విజేతలకు బహుమతులు అందచేస్తున్న దద్దాల నారాయణ యాదవ్

కనిగిరిరూరల్: క్రీడల్లో గెలుపోటములు సహజమని, క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని వైఎస్సార్ సీపీ కనిగిరి ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. మహాశివరాత్రి పురస్కరించుకుని వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీ విజేతలకు బుధవారం రాత్రి దద్దాల నారాయణ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. మున్సిపల్ చైర్మన్ గఫార్,జెడ్పీటీసీలు కస్తూరిరెడ్డి, ఒకేరెడ్డి, పిల్లి లక్ష్మీ నారాయణరెడ్డి, కటికల వెంకటరత్నం, టి.కృష్ణారెడ్డి, మార్తాల వెంకటేశ్వరరెడ్డి, డాక్టర్ రసూల్, మహేంద్రారెడ్డి, సర్పంచ్ స్వర్ణ ఏడుకొండలురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్వామికి వెండి నాగపడిగ విగ్రహం అందజేత



స్వామి వెండి విగ్రహాన్ని అందజేస్తున్న దాత చీమలమర్రి రవీంద్ర

కనిగిరిరూరల్: మహా శివరాత్రిని పురస్కరించుకుని కొండపై కొలువై ఉన్న విజయమార్తండేశ్వర స్వామి దేవస్థానానికి పట్టణంలోని పాతూరుకు చెందిన చీమలమర్రి శ్రీరామమూర్తి కుమారుడు రవీంద్ర సుమారు 5.5 కిలోల వెండి నాగపడిగ, విగ్రహాన్ని బుధవారం అందచేశారు. దేవస్థాన కమిటీ అధ్యక్షుడు గొంట్లా మల్లికార్జునరావు, ఐవీ నారాయణ, కొలిపర్తి మారుతీకుమార్, నరేష్, జయరాం, నారాయణరెడ్డి, చెంగాలయ వెంగళరావు, సుబ్బయ్య, జగదీష్, గురస్వామి పాల్గొన్నారు.

పరిశ్రమలు స్థాపించి యువతకు ఉద్యోగాలు కల్పించాలి

పామూరు: కూటమి ప్రభుత్వం ప్రతిపాదిత నిమ్జ్ ప్రాంతంలో పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సీపీఎం పశ్చిమ ప్రకాశంజిల్లా మాజీ కార్యదర్శి సయ్యద్ హనీఫ్ అన్నారు. మండలంలోని బోడవాడవద్ద ప్రతిపాదిత నిమ్జ్ ప్రాంతాన్ని బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పరిశ్రమలు ఏర్పాటుచేసి ఉద్యోగావకాశాలు కల్పించకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. కార్యక్రమంలో ఊసా వెంకటేశ్వర్లు, కె.శంకర్, బడుగు వెంకటేశ్వర్లు, కొండలరావు, ఖాదర్‌బాషా, చల్లా వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, వీరనారాయణ, సుబాని పాల్గొన్నారు.



చెన్నిపాడులో ప్రత్యేక అలంకరణలో సంగమేశ్వర స్వామి



కె.ఉప్పలపాడులో స్వామి గ్రామోత్సవం



విశిష్ట అలంకరణలో నారాయణస్వామి మూల విగ్రహమూర్తి



అనుమునిగిరి శివరామ బ్రహ్మేంద్రస్వామి ఆలయం లో పూజల్లో పాల్గొన్న దద్దాల, నాయకులు, భక్తులు



వీరాపురంలో భక్తుల పూజలు



కె.బిట్రగుంట కాలభైరవస్వామి ఆలయంలో కాలభైరవునికి ప్రత్యేక పూజలు

హరహర మహాదేవ.. శంభో శంకర..



పూజల అనంతరం నియోజకవర్గ నాయకులతో ఇన్‌చార్జ్‌లు చెవిరెడ్డి, దద్దాల



మిట్టపాలెం నారాయణస్వామి ఆలయంలో పూజల్లో పాల్గొన్న ఇన్‌చార్జ్ దద్దాల, నాయకులు

పామూరు: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శైవక్షేత్రాలు భక్తుల శివనామస్మరణతో మార్మోగాయి. స్థానిక వల్లీసమేత భుజంగేశ్వర స్వామి, అష్టాదశ శక్తి, ద్వాదశజ్యోతిర్లింగ ఆలయం, వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం, బొట్లగూడూరులోని కామాక్షీసమేత రామలింగేశ్వరస్వామి, దాదిరెడ్డిపల్లెలోని పార్వతీసమేత నీలకంఠేశ్వర స్వామి, మోపాడు పంచాయతీ పరిధిలోని గొందిమల్లేశ్వరస్వామి, పడమటి కట్టకిందపల్లె శ్యామలాకామాక్షి సమేత మల్లేశ్వరస్వామి, అనుమునిగిరి శ్రీశివరామ బ్రహ్మేంద్రస్వామి ఆలయాల్లో స్వామికి ఏకాదశ రుద్రాభిషేకాలు, అమ్మవారికి కుంకుమపూజ, పంచామృతాభిషేకం నిర్వహించారు. అనుమునిగిరి శివరామబ్రహ్మేంద్రస్వామి క్షేత్రంలో వైఎస్సార్‌సీపీ కనిగిరి ఇన్‌చార్జ్ డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ స్థానిక నాయకులతో కలిసి పూజల్లో పాల్గొన్నారు. భుజంగేశ్వర ఆలయంలో ఈఓ గిరిరాజ నరసింహబాబు ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, కందుల శ్రీనివాసరెడ్డి, పార్టీ యూత్ మండల అధ్యక్షుడు యాదాల సాయికిరణ్, గట్లా విజయభాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

పీసీపల్లి: మహాశివరాత్రి పర్వదాన్ని పురస్కరించుకొని శివనామస్మరణతో ఆలయాలు మార్మోగాయి. మండలంలోని వెంగళాపురం సమీపంలో పాలేటి ఒడ్డున కొండపై వెలసిన పంచలింగాలకొండలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు పంచలింగేశ్వరునిగా దర్శనమిచ్చారు. పెద్ద అలవలపాడులో రామలింగేశ్వరునిగా భక్తులకు శివయ్య దర్శనం ఇచ్చారు. అదేవిధంగా పెదయిర్లపాడు మల్లేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక అలంకరణలో స్వామికి పంచామృతాభిషేకం, విశేష పూజలు చేశారు. భ్రమరాంబిక మల్లేశ్వర స్వామి వారి కల్యాణం కనులపండువగా సాగింది. స్వామిని దర్శించుకునేందుకు భక్తులు బారులుతీరారు.

కనిగిరిరూరల్: హర హర మహాదేవ శంభో శంకర.. హరోం..హర ..శివనామస్మరణతో శైవ క్షేత్రాలు మార్మోగాయి. మహా శివరాత్రి సందర్భంగా శివాలయాల్లో ఉదయం నుంచే పార్వతీ పరమేశ్వరులకు విశిష్ట పూజలు చేశారు. కొండపై కొలువైన శ్రీవిజయమార్తండేశ్వర స్వామి, ఆలయం, కొండ కింద ఉన్న కాశీ విశ్వేశ్వర సమేత ఆలయం, కనక పట్టణంలోని శివాలయం, సాయిబాబా గుడిలోని భవానికి శంకర స్వామి ఆలయం, పునుగోడు సిద్దేశ్వర స్వామి ఆలయం, నందనమారెళ్లల్లోని బాలకోటేశ్వర స్వామి ఆలయాల్లో శివ పార్వతులకు ప్రత్యేక పూజలు, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, కళ్యాణోత్సవాలు ఎంతో నియమ నిష్టలతో జరిగాయి. సాయిబాబా గుడిలోని భవాని శంకర స్వామికి 108 వెండి పుష్పాలతో ప్రత్యేక పూజలు చేశారు. విజయమార్తండేశ్వర స్వామి ఆలయంలో న్యాయవాది చప్పరపు వాసు ఆధ్వర్యంలో, పునుగోడులో ఆలయ పూజారి నుదురు సుబ్బయ్య ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ కమిటీల పర్యవేక్షణలో కార్యక్రమాలు జరిగాయి.

హనుమంతునిపాడు: మహా శివరాత్రిని పురస్కరించుకొని శైవక్షేత్రాలు కిటకిటలాడాయి. భక్తుల శివనామస్మరణతో ఆలయాలు మార్మోగాయి. పెద్దగొళ్లపల్లిలో మల్లేశ్వరస్వామి, వీరరాంపురంలో రాజా శ్యామలాంబ సమేత ఓం కారేశ్వరస్వామి, చిన్న ముప్పాళ్లపాడులో త్రిపురసుందరి సంఘమేశ్వర ఆలయంలో, నందనవనం వద్ద వెలుగొండపై వెలసిన మల్లప్పచల శివాలయంలో, కొత్తూరు అగ్రహారంలో ఉన్న శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆలయాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయించారు. భక్తులకు ఆలయాల్లో అన్నదానం ఏర్పాటు చేశారు.

సింగరాయకొండ: మండలంలోని శివాలయాల్లో బుధవారం స్వామివారికి ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు. మండలంలోని పాతసింగరాయకొండ అయ్యప్పస్వామి దేవస్థానం, సోమరాజుపల్లి, శానంపూడి, పాకల ఇతర గ్రామాల్లోని శివాలయాల్లో స్వామికి ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించి అన్నదానం ఏర్పాటు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

టంగుటూరు: మహాశివరాత్రిని పురస్కరించుకొని మండలంలో శివాలయాలు శివనామస్మరణతో మార్మోగాయి. జమ్ములపాలెంలోని 108 శక్తి పీఠ సమేత 1116 శివలింగాల ఆలయంలో పంచముఖేశ్వరుడుకి పంచామృత అభిషేకాలు, తులసి పూజలు చేశారు. భక్తులు 1116 శివలింగాల చుట్టూ ప్రదక్షిణలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అలాగే అన్నపూర్ణ సమేత కాశీవిశేశ్వర స్వామికి పంచామృత అభిషేకం నిర్వహించారు. స్వామి కల్యాణం కనులపండువగా సాగింది. అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు. సాయంత్రం గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. పసుకుదురులో సాక్షాత్తు శ్రీరామ చంద్రుడు ప్రతిష్ఠించిన పురాతన శివాలయంలో ప్రత్యేక పూజలు చేసి కల్యాణం నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. మహాశివరాత్రిని పురస్కరించుకొని జమ్ములపాలెం పంచముఖేశ్వర స్వామి ఆలయానికి వచ్చిన భక్తులకు ఒంగోలు ఐక్యత వెల్ఫేర్ సొసైటీ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. సుమారు 2 వేల మంది భక్తులకు అన్నదానం చేసినట్లు సొసైటీ నిర్వాహకులు రవి తెలిపారు.

జరుగుమల్లి(సింగరాయకొండ): జరుగుమల్లి మండలంలోని శివాలయాల్లో బుధవారం శివనామస్మరణ మార్మోగింది. కె.బిట్రగుంట కాలభైరవస్వామి దేవస్థానంలో కాలభైరవుడికి ప్రత్యేక పూజలు చేసి భక్తులచే జలాభిషేకం నిర్వహించారు. తరువాత తమిళనాడు మాజీ ప్రధాన కార్యదర్శి, ఐఏఎస్ పాపిశెట్టి రామమోహనరావు అఖండ హోమంలో పాల్గొన్నారు. అన్నదానం ఏర్పాటుచేశారు. ఆలయంలో సుమారు 2 వేల మందికి పైగా భక్తులు పాల్గొని స్వామివారికి జలాభిషేకం నిర్వహించారు. నర్సింగోలు లోని శనేశ్వరాలయంలో స్వామికి ప్రత్యేక పూజలు చేశారు.

పొన్నలూరు: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకోని మండలంలోని చెన్నిపాడు సంగమేశ్వర స్వామికి భక్తులు బుధవారం విశిష్ట పూజలు నిర్వహించారు. జిల్లాతో పాటు రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి సంగమేశ్వర స్వామిని దర్శించుకోని మొక్కులు తీర్చుకున్నారు. జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, పలువురు స్వామిని దర్శించుకోని మొక్కులు తీర్చుకున్నారు. పంటవారిపాలెంకు చెందిన అభయాంజనేయ భజన బృందం ఆలపించిన కీర్తనలు అందరిని ఆకట్టుకున్నాయి. భక్తులకు రెడ్డి సంక్షేమ సంఘం, కాకతీయ కమ్మ సంఘం వారు మాధ్యాహ్నం నుంచి రాత్రి వరకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఎస్సై అనూక్ బందోబస్తు నిర్వహించారు.

సీఎస్‌పురం(పామూరు): మండలంలోని ప్రముఖ పర్యాటక కేంద్రం, ప్రసిద్ధి పుణ్యక్షేత్రం భైరవకోన, మిట్టపాలెంలోని నారాయణస్వామి ఆలయాలతో పాటు మండలంలోని శైవక్షేత్రాలు శుక్రవారం శివనామస్మరణతో మార్మోగాయి. ప్రసిద్ధభైరవకోన క్షేత్రానికి, మిట్టపాలెం నారాయణస్వామి ఆలయానికి ప్రకాశం, నెల్లూరు, కడప, కర్నూ, గుంటూరు జిల్లాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా భైరవకోన ఆలయంలో త్రిముఖదుర్గాదేవి, నగరుశ్వరుడు, భర్గలేశ్వరుడు, కాలబైరవ ఆలయాల్లో అర్చకులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించగా పూజా కార్యక్రమాల్లో భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం జలపాతంవద్ద నీటిలో సందడి చేశారు. ఈసందర్భంగా భైరవకోన ఆలయానికి వచ్చిన వైఎస్సార్ సీపీ ఒంగోలు పార్లమెంట్ ఇన్‌చార్జ్ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, కనిగిరి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ దద్దాల నారాయణయాదవ్‌కు ఘనస్వాగతం పలికారు. అనంతరం దర్శనం చేయించి ఘనంగా ఆయనను సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం రెడ్లసంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన సత్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఇన్‌చార్జ్ డాక్టర్ దద్దాల మిట్టపాలెం నారాయణస్వామి ఆలయంలో పూజల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఈఓ శ్రీగిరిరాజు నరసింహబాబు దద్దాలను సన్మానించి ప్రసాదం అందజేశారు. ముందుగా దద్దాల రెడ్లసంక్షేమసంఘం ఆధ్వర్యంలో వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, పాలుగుళ్ల మల్లికార్జునరెడ్డి, దుగ్గిరెడ్డి జయరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం రాజుపాలెం సంగమేశ్వర ఆలయంలో పూజలు చేశారు. భైరవకోనం ఈఓ డి.వంశీకృష్ణారెడ్డి, ముప్పాళ్ల శ్యామ్‌సుందర్‌రాజు భక్తులకు వసతి సదుపాయాలు, అన్నప్రసాదం సమకూర్చారు. సీఐ భీమానాయక్, ఎస్సై సుమన్ ఆధ్వర్యంలో భద్రతాచర్యలు చేపట్టారు. కార్యక్రమంలో పీడీసీసీబీ మాజీ చైర్మన్ వై.ఎం.ప్రసాదరెడ్డి, జెడ్పీటీసీలు మేకల శ్రీనివాసులు, గుంటక తిరుపతిరెడ్డి, కస్తూరిరెడ్డి, వైస్ ఎంపీపీలు దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, భూమిరెడ్డి ప్రభంజనావెంకటరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు పాలుగుళ్ల మల్లికార్జునరెడ్డి, గంగసాని హుసేన్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల నారాయణరెడ్డి, బైరెడ్డి తిరుపతిరెడ్డి, టీయూసీ జిల్లా అధ్యక్షుడు మితికాల గురవయ్య, మిట్టపాలెం నారాయణస్వామి ఆలయ మాజీ చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి, మైనారిటీసెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్.బుజ్జి, సిద్దు వెంకటరెడ్డి, మేకల బాలుయాదవ్, తమ్మినేని సుజాత, సీహెచ్ రాధాకృష్ణారెడ్డి, ముదుమాల నారాయణరెడ్డి, బసివి చంద్రశేఖర్, సిద్దారెడ్డి, పిల్లి లక్ష్మీనారాయణరెడ్డి పాల్గొన్నారు.

సీఎస్‌పురం(పామూరు): మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం నారాయణస్వామి ఆలయంలో స్వామి 67వ సాప్తాహ్నిక, మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం అర్చకులు మంకాల శివప్రసాద్, పప్పు శ్రీకాంత్‌శర్మ ఆధ్వర్యంలో లక్ష్మీనారాయణ సహిత రుద్రహోమాలు నిర్వహించారు. స్వామికి ఈఓ శ్రీగిరిరాజు నరసింహబాబు, వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చిన ఆదినారాయణ ఆధ్వర్యంలో రుత్వికుల వేదమంత్రాల నడుమ మహానివేదన, మహాపూర్ణాహుతి నిర్వహించారు.ఆలయం వద్ద డాక్టర్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు.

కొండపి: మండలంలోని కె.ఉప్పలపాడులో గంగా భ్రమరాంబిక మల్లికార్జున స్వామి గ్రామోత్సవం బుధవారంరాత్రి కనులపండువగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ ఉపాధ్యక్షుడు డాకా పిచ్చిరెడ్డి ఆధ్వర్యంలో గ్రామోత్సవం సాగింది. స్వామిని గ్రామంలోని అన్ని వీధుల్లో ఊరేగించారు.



పసుకుదురులో ప్రత్యేక అలంకరణలో ప్రాచీన శివలింగం



పెదయిర్లపాడులో మల్లేశ్వర స్వామి కల్యాణం



సాయిబాబ గుడిలో భవానీ శంకర స్వామికి పూజలు



కనిగిరి శివాలయంలో భక్తుల పూజలు



జమ్ములపాలెంలో పూజలందుకుంటున్న పంచముఖేశ్వరుడు



జమ్ములపాలెం ఆలయం వద్ద అన్నదానం



చెన్నిపాడులో సంగమేశ్వరుని దర్శనార్థం బారులు తీరిన భక్తులు



కాలభైరవస్వామి ఆలయంలో జలాభిషేకానికి బారులు తీరిన భక్తులు



పామూరు భుజంగేశ్వర ఆలయంవద్ద దర్శనానికి క్యూలో ఉన్న భక్తులు

చెవిరెడ్డికి ఘన స్వాగతం



చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న దద్దాల, ఇతర నేతలు



నందనమారెళ్ల గుడిలో చెవిరెడ్డి, దద్దాల నారాయణ, బన్నీ ప్రత్యేక పూజలు

కనిగిరిరూరల్: మహాశివరాత్రి పురస్కరించుకుని నియోజకవర్గంలోని పలు ఆలయాల్లో జరిగే ప్రత్యేక పూజల్లో పాల్గొనేందుకు వచ్చిన వైఎస్సార్ సీపీ ఒంగోలు పార్లమెంటరీ ఇన్‌చార్జి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని కనిగిరిలో పార్టీ నేతలు ఘనంగా స్వాగతం పలికారు. మండలంలోని నందనమారెళ్ల వద్ద పార్టీ కనిగిరి ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో పీడీసీసీబీ మాజీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి(బన్నీ), మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, జెడ్పీటీసీల సంఘం అధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి, జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి, డాక్టర్ పెరుగు మురళీ కృష్ణా, ఆవుల భాస్కర్‌రెడ్డి, సూరసాని మోహన్‌రెడ్డి, సిరుప గోవర్ధన్‌రెడ్డి, జి.ఆదినారాయణరెడ్డి, కె.వెంకటరత్నం పార్టీ నేతలు స్వాగతం పలికి, ఘనంగా సన్మానించారు.

నందన మారెళ్ల గుడిలో ప్రత్యేక పూజలు

మండలంలోని నందనమారెళ్ల కొండపై ఉన్న బాల కోటేశ్వర స్వామి ఆలయంలో పార్టీ ఒంగోలు పార్లమెంటరీ ఇన్‌చార్జి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, పార్టీ కనిగిరి ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్, పీడీసీసీబీ మాజీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి తదితరులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఓకేరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు కస్తూరిరెడ్డి, జి.బొర్రారెడ్డి, యక్కంటి శ్రీనివాసులరెడ్డి, మాజీ ఎంపీపీ గాయం బలరాంరెడ్డి, పార్టీ ప్రజా ప్రతినిధులు, వివిధ విభాగాల అధ్యక్షులు, నాయకులు కేవీ రమణారెడ్డి, డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి, కాసుల గురవయ్య, స్వర్ణ ఏడు కొండలురెడ్డి, పల్నాటి భాస్కర్‌రెడ్డి, చింతం శ్రీను, దాసరిమురళీ, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, తూము వెంకట కృష్ణారెడ్డి, డాక్టర్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

కల్యాణం..కమనీయం..



కొండపిలో నిర్వహించిన శివపార్వతుల కళ్యాణం

కొండపి: శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని కొండపి, కట్టవారిపాలెం గ్రామాల మధ్య ఉన్న అయ్యప్ప స్వామి దేవస్థానంలో బుధవారం శివపార్వతుల కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. శివపార్వతుల కల్యాణాన్ని వీక్షించడానికి భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. రాత్రికి కండ్లగుంట రమణయ్య, తిరుపతమ్మ దంపతుల సహకారంతో విద్యుత్ ప్రభను ఏర్పాటు చేశారు. ప్రభ పై ఏర్పాటు పాటకచేరి ఆకట్టుకుంది. కార్యక్రమంలో కమిటీ సభ్యులు భక్తులు గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. మండలంలో అన్ని శివాలయాలలో శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొండపిలోని శివాలయం, ఉప్పలపాడు శివాలయాల్లో అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు.

మర్రిపూడి: మహాశివరాత్రి పండుగను పురస్కరించుకుని మండలంలోని కూచిపూడి రామలింగేశ్వరస్వామి ఆలయంలో బుధవారం పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు గూడలి కృష్ణచైతన్యశర్మ స్వామికి మహాఅభిషేకం, లింగోద్భాకాల అభిషేకం చేశారు. అనంతరం స్వామి కల్యాణం ఘనంగా నిర్వహించారు. స్వామిని ఉల్లకిపై ఉంచి మేళతాళాలతో ఊరేగించారు. స్వామి కల్యాణాన్ని తిలకించేందుకు భక్తులు ఆలయానికి భారీగా తరలివచ్చారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు.

నిత్యాన్నదాన సత్ర భవనం ప్రారంభం



అన్నదాన సత్రాన్ని ప్రారంభిస్తున్న చెవిరెడ్డి భాస్కరరెడ్డి, దద్దాల నారాయణ

సీఎస్‌పురం(పామూరు): స్థానిక గంగమ్మ ఆలయంలో జెడ్పీటీసీ మేకల శ్రీనివాసులు, కేతనబోయిన శ్రీనివాసులు సొంత నిధులు రూ.11 లక్షలతో నిత్య అన్నదాన సత్రం నిర్మించారు. ఈ సత్రాన్ని బుధవారం వైఎస్సార్ సీపీ ఒంగోలు పార్లమెంట్ ఇన్‌చార్జ్ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, పార్టీ కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ ప్రారంభించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పాలుగుళ్ల మల్లికార్జునరెడ్డి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల నారాయణరెడ్డి, సన్నపురెడ్డి ప్రకాష్‌రెడ్డి, టీయూసీ జిల్లా అధ్యక్షుడు మితికాల గురవయ్య, మేకల బాలుయాదవ్, అటేలయ్య పలువురు నాయకులు పాల్గొన్నారు.

నేడు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్‌మేళా

కనిగిరిరూరల్: ఏపీ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కార్యాలయం, సీడాప్ సంయుక్తంగా ఈ నెల 27న గురువారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు జిల్లా నైపుణాభివృద్ధి అధికారి జె.రవితేజ ఒక ప్రకటనలో తెలిపారు. జాబ్‌మేళాలో పలు కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారన్నారు. 19 ఏళ్ల నుంచి 30 ఏళ్ల లోపు ఉన్న ఇంటర్ లేదా ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన నిరుద్యోగ యువతీ యువకులు జాబ్‌మేళాలో పాల్గొనవచ్చన్నారు. కనిగిరి ప్రాంత నిరుద్యోగ యువత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 80088 22821 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.